# నీతి నిజాయితీగా పనిచేసేవారినే ప్రజలు ఎన్నుకోవాలి : టీజి వెంకటేష్



**నంద్యాల విద్య, జనవరి 9, ప్రభాతవార్తః** గ్రామాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందాలి అంటే నీతి నిజాయితీగా పనిచేసేవారిని ఎన్నుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్ర మంత్రి సత్యపాల్ సింగ్, జైపాల్‌తో కలిసి ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ ప్రజలు కులాల, మతాల పేరుతో విడిపోకుండా అభివృద్ధి, అకాంక్ష దేశ సమగ్రత లక్ష్యంగా తమ నేతలను ఎన్నుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోఢీ బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ భద్రత ప్రతిష్టతను ఎంతోగానో పెంచారన్నారు కరోనా కష్టకాలంలో ప్రపంచ దేశాలన్ని కష్టాలతో విలవిల లాడితే ప్రధాని మాత్రం వారికి కావాల్సినవన్ని సమకూరుస్తు ప్రపంచానికి మాత్రం వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా దేశాన్ని నిలిపారని టీజీ కొనియాడారు. ఒకవైపు ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలుచేస్తునే మరోవైపు దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ఘనత నరేంద్రమోఢీకీ మాత్రమే దక్కుతుందన్నారు. అలాగే గార్గేయపురం గ్రామంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఈగ్రామం తన నియోజకవర్గంలో ఉండేదని అప్పుడు మంచినీటి వసతి కూడ ఉండేది కాదన్నారు. అటు వంటి గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి అడిగిన వారందరికి నీళ్ల ఇండ్ల స్థలాలు అందజేసి సొంత ఇంటిని నిర్మించుకునేలా చేశామన్నారు. కార్యక్రమంలో జేసి నారపురెడ్డి మౌర్యా, బిజెపి నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు..
## అండగా ఉంటాం..!

- టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.3 లక్షలు సాయం
- చంద్రబాబు సిఎం అయితేనే అందరికి న్యాయం
- నారా భువనేశ్వరి

**పెద్దకడబూరు, జనవరి 9, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్టును చూసి తట్టుకోలేక పెద్దకడబూరుకు చెందిన గోనుపాడు గోపాల్ అనే టిడిపి కార్యకర్త మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి వారికి పార్టీ తరుపున రూ.3 లక్షల చెక్కును అందజేశారు. అధైర్య పడవద్దు చనిపోయిన ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చంద్రబాబు సిఎం అయితే జెండామోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసా మని హామీ ఇచ్చారు. వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని వచ్చేది టిడిపి ప్రభుత్వమే అని అందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి, నరవ రమాకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ, ఎంఎల్‌సి అనూరాధ, మీనాక్షి నాయుడు, బిటి నాయుడు, ముత్తురెడ్డి, రాఘవేంద్రరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, యేసేపు, దశరథరాముడు, మీసేవ ఆంజనేయులు, నరసన్న అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలుగుదేశంలో.. భగ్గుమన్న వర్గవిభేదాలు..!



### రా... కదలిరా సభకు రాని ఎవి.. ఇరిగెల

**ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీలో పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సాక్షిగా వర్గవిభేదాలు భగ్గుమన్నాయి...** తెలుగుదేశం రాష్ట్రవ్యాప్తంగా పొత్తుపెట్టుకున్న ఆపార్టీ కన్వీనర్ ఇరిగెల రాంపుల్లారెడ్డికి టిడిపి సీనియర్ నాయకుడు ఎవి సుబ్బారెడ్డికి రా... కదలిరా బహిరంగ సభకు పిలుపులేదు. ఏకంగా సీనియర్ నాయకుడు ఎవి సుబ్బారెడ్డిని సభకు రానివ్వద్దని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ తెలుగుదేశం నాయకులకు తెగేసి చెప్పడం జరిగింది. దీంతో 8వ తేది రాత్రే సభ ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి ఆళ్లగడ్డ నుంచి హుటాహుటిన నంద్యాలకు చేరుకొని ఫరూక్ ఇంటి వద్ద ఎవి సుబ్బారెడ్డితో చర్చలు జరిపారు. గతంలో మీకు మీకు ఎన్ని మనస్పర్థలు ఉన్నా పార్టీ అధ్యక్షుని బహిరంగ సభ కాబట్టి మీరు మిన్నుకుండాలని ఎవిని ప్రభాకర్ చౌదరి కోరినట్లు సమాచారం. దీంతో పార్టీ సీనియర్ నాయకుడిగా పెద్ద మనుస్సుతో రా..కదలిరా సభకు కదలిరాకుండా ఎవి ఇంటికే పరిమితం కావడం టిడిపి వర్గవిభేదాలకు నిదర్శనం.

- పార్టీలో ఎవికి పెరిగిన క్రేజ్
- ముందే చెప్పిన ప్రభాతవార్త

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః** అలాగే తన తండ్రి భూమా నాగిరెడ్డి కాలం నుండి ఇరిగెల సోదరులకు సరిపడదు. దీంతో టిడిపికి, జనసేనకు రాష్ట్ర వ్యాప్తంగా పొత్తు కలిగి ఉన్నా ఆళ్లగడ్డలో మాత్రం రా..కదలిరా సభకు పిలువకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఎవి సుబ్బారెడ్డి, బహిరంగ సభకు రాకపోయినా తన అభిమానులను, అనుచరగనాన్ని సభకు పంపడం జరిగింది. దీంతో పార్టీ అదిష్టా అదేశాల మేరకు సభకు రాకుండా ఇంటికే పరిమితం కావడంతో తెలుగుదేశం పార్టీలో ఎవి సుబ్బారెడ్డికి మరింత క్రేజ్ పెరిగింది. 20 సంవత్సరాల క్రితం ఆళ్లగడ్డలో తెలుగుదేశం పార్టీ ఇలాంటి బహిరంగ సభ ఏర్పాటు చేసింది. నేడు తిరిగి ఇక్కడ సభ నిర్వహించడంతో ఆళ్లగడ్డ తెలుగుదేశం కార్యకర్తల్లో ఉత్సాహం పెల్లుబికింది. అయితే అజాతశత్రువులు ఒకేవేదికపై నిలిచేరా అనే వార్తను సోమవారం ప్రధానం వార్త దినపత్రిక ప్రచురించింది. జరగబోయే విషయాన్ని రా... కదలిరా సభకు ఎవి, ఇరిగెల దూరంగా ఉంటారని అఖీలప్రియ ఎవి, ఇరిగేల ఒకేవేదికపై నిలువరని వార్త ముందేచెప్పడం జరిగింది. మంగళారం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సాక్షిగా వార్త ముందే చెప్పిన విషయం తేటతెల్లమయింది.

## రైతులకు జలకళ వరంలాంటిది - ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, జనవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో వైఎస్సార్ జలకళ ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఉచిత మోటర్ పంప్ సెట్లను బనగానపల్లె ఎమె ్మల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. రైతులు పెద్దఎత్తున ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 104 మంది రైతులకు 104 ఉచిత మోటర్ పంప్ సెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేయడం జరిగిందని అందులో భాగంగానే రైతు భరోసా పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.13500 లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా ఎంతో మంది సన్న, చిన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎన్టీఆర్ జలసిరి ద్వారా బోరు వేయించుకునేవారని అదే వైసీపీ ప్రభుత ్వంలో వైఎస్సార్ జలకళ ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ఎంపిడివో ఏ.శివరామయ్య, జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీవిద ్య, వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్దన్‌రెడ్డి, జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ పుల్లారెడ్డి, ఎంపిపి మానసవీణ, బండి బ్రహ్మానందరెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు, ఈశ్వర్ నాయక్, సింగనపల్లె పులా ్లరెడ్డి, బనగానపల్లె మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.




### కేంద్ర ఎన్నికల సంఘం విజయవాడ లో నిర్వహించిన సమా వేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్





## నందీశ్వరునికి అభిషేకం



**మహానంది, జనవరి 9, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రం నందు నందీశ్వరునికి అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్గసిర బహుళత్రయోదశి, శివప్రదోషం సందర్భంగా క్షేత్రంనందలి నందీశ్వరునికి ప్రదోషకాలం నందు నందీశ్వరాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ద్వారాపాలకపూజ, పీఠార్చన, పంచామృతాభిషేకం, వివిధ చూర్ణాభిషేకం, నందీశ్వరఅర్చన వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గంగోత్రికి చెందిన నాగసాధు, సత్యనారాయణస్వామిజీలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో స్వర్ణయుగం కోసం..
# టిడిపితో నడవండి..!

- నంద్యాల జిల్లాలో అన్నిస్థానాలు మావే
- అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి
- ఆళ్లగడ్డ సభలో చంద్రబాబు నాయుడు వెల్లడి



**ఆళ్లగడ్డ, జనవరి 9, ప్రభాతవార్తః** రా...కదలిరా తెలుగుదేశం పిలుస్తోంది అనే పిలుపు ఇవ్వగానే నంద్యాల పార్లమెంటు నడుంబిగించిందని, ఆళ్లగడ్డ అదరగొట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా ఘాట్ సమీపంలో మంగళవారం మాజీ మంత్రి భూమా అఖీలప్రియ అధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించి రాతియుగం నాటి కాలంలోకి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని పేదవారిని నిరుపేదలుగా యువతను నిరుద్యోగులుగా మార్చారన్నారు. మళ్లీ స్వర్ణయుగం లాంటి పాలన కావాలంటే నాతో నడవాలన్నారు. ఈ జన ప్రభంజనాన్ని చుస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకువస్తున్నాయని రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలో టిడిపి గెలుపుబావుట ఎగురవేస్తుందని స ్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న సమయంలో ఈప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి ఆయన వివరించారు. ఈరోజు ఆళ్లగడ్డ వాసులకు జాతీయ రహదారిని తమ ప్రభుత్వ హయాంలోనే మంజూరుచేసి పూర్తిచేశామనా ్నరు. తెలుగుగంగ ప్రాజెక్టును తెచ్చి రాయలసీమకు సాగునీరు అందించిన ఘనత నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామరావుదే అన్నారు. ఆయన ఒక యుగపురుషుడు అని కొనియాడారు. ఓర్వకల్లు జాతీయ విమానాశ్రయాన్ని తీసుకువచ్చిన ఘనత కూడ తమదే అన్నారు. ముచ్చుమర్రి, పులకుర్తి, ఓర్వకల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తిచే స్తామని తాము అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీలను ఆదుకుంటామని ఈప్రభుత్వం వారిపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అసమర్థపాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకువస్తామని హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి గాలేరునగరి కుడికాల్వ హెచ్‌ఎల్‌సి అధునీకరణ, ఫుడ్‌ప్రాసెసింగ్ ఇండస్ట్రీయల్‌ను తీసుకువస్తామని నిరుద్యోగ సమస్యల నివారణకు మెగా డిఎస్సీతో పాటు ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే బిజి బిజిగా ఉన్నారనే ఆయన పేరే బిజేంద్రారెడ్డి అని ఆహారం కూడ తీసుకోవడం మానేసి ఇసుక, ఎర్రమట్టి, బియ్యం వ్యాపారాల్లో మునిగిపోయారని అలాగే నంద్యాల, డోన్, శ్రీశైలం, బనగానపల్లె ఎమ్మెల్యేలను కూడ విమర్శించారు. వీరందరు ఇన్నిచేస్తున్నా వీరిని మార్చె ధైర్యం జగన్‌మోహనరెడ్డికి లేదన్నారు. అంతకుముందు మాజీ మంత్రి భూమా అఖీలప్రియ, జగత్ విఖ్యాత్‌రెడ్డి, మాజీ మంత్రులు, ఇంచార్జీలు, తదితరులు మాట్లాడుతూ సభాధ్యక్షులుగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వ్యవహారించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన హార్షధ్వనులతో సభమారుమ్రోగింది.

# 80 కోట్ల మందికి..
# ఉచిత బియ్యం అందిస్తున్నాం..!

**: రాష్ట్ర కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్ .పి.సింగ్ బగేల్**



**కర్నూలు విద్య జనవరి 9 ప్రభాత వార్త:** దేశంలో 80 కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తున్నామని, నాలుగు కోట్ల మందికి ఇల్లు కట్టిస్తున్నామని, పది కోట్ల మందికి గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నామని రాష్ట్ర కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్ .పి.సింగ్ బగేల్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మంత్రి కర్నూలు జనరల్ హాస్పిటల్లో సందర్శించి అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ కార్డులు, ఉచిత బియ్యం, సిలిండర్లు, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను పేదలకు మోడీ ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు.. భారత దేశంలో ఎప్పుడు లేని విధంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆయుష్మన్ కార్డులు పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్లో 1.51 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేయగా, కర్నూలు జిల్లా లో 3.96 లక్షల కార్డు అందజేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం కోసం 160 హాస్పిటల్ లు ఎంపానెల్ చేసినట్లు మంత్రి తెలిపారు. కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం క కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ కు సెంట్రల్ షేర్ 72 కోట్లు కాగా, ఇందులో 54 కోట్లు విడుదల చేశామని మరో 18 కోట్ల రూపాయలు కూడా విడుదల చేస్తామని తెలిపారు..అనంతరం మంత్రి డాక్టర్లతో మాట్లాడారు. విద్య, వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని, వైద్యులు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని మంత్రి సూచించారు.

# ఎస్సీ అభ్యర్థులకు రెండవ సారి నో చాన్స్..!?

**నందికొట్కూరు, జనవరి 9, ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గం రిజర్వ్(ఎస్సీ) అయిన నాటి నుండి గెలిచిన అభ్యర్థికి ఇక్కడ రెండవ సారి నో చాన్స్ అన్న రీతిలో పార్టీలు టికెట్లు ఇస్తుండడంపై తీవ్ర చర్చనీయాంశమైంది. ఢీలిమిటేషన్‌లో తొలిసారిగా నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, పాములపాడు మండలాలను కలిసి ఎస్సీ రిజర్డ్వ నియోజకవర్గంగా ఏర్పడింది. మొదటిసారి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న లబ్బి వెంకటస్వామికి 2009లో వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో టికెట్ రావడంతో ఆయన చిమ్మె బిచ్చెన్నపై గెలిచి తొలి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం కొన్ని పరిణామాల దృష్ట్యా ఆయన పార్టీ మారి టిడిపిలో చేరారు. తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఆయన ఒటిమి చెందారు. అనంతరం 2014లో వైసిపి నుండి ఎక్కలదేవి ఐజయ్య లబ్బి వెంకటస్వామిపై విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగగా రెండవ సారి ఆయనకు టికెట్టు దక్కలేదు, 2019లో వైసిపి నుండి పోటీచేసిన రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ తోగూరు ఆర్థర్ టిడిపి అభ్యర్థి బండి జయరాజ్‌పై నియోజకవర్గ చరిత్రలో ఎవరికి రాని అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న తోగూరు ఆర్థర్ నియోజకవర్గంలో నిత్యం అందరికి అందుబాటులో ఉంటు జగనన్న ఆదేశాల మేరకు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు సి.యం.ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొంటు ప్రజలతో మమేకం అయ్యారు. రెండవ సారి టికెట్టు ఆర్థర్‌కు వస్తుందని అందరు ఊహించారు. అయితే ఇక్కడ సమస్య మొదలైంది. గత మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్యేకు శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డిల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా అది టిక్కెట్‌పై ప్రభావం చూపడంతో వారి మధ్య దూరం పెరిగింది. బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆర్థర్ కు కాకుండ తాను సూచించిన వారికి టిక్కెట్ ఇవ్వాలని సి.యం.వద ్ద పట్టుపట్టడం, తనపై ఎవరి పెత్తనం లేకుండా టికెట్టు ఇస్తేనే పోటీ చేస్తానని ఎమ్మెల్యే ఆర్థర్ భాహాటంగా చెప్పడంతో సమస్య ముదిరి పాకానపడింది. ఏది ఏమైతేనేమి నియోజకవర్గంలో రెండవ సారి టికెట్టు దక్కుతుందా లేదా దక్కదా విషయం రెండు రోజులలో తేలనుంది. దీనిపై నియోజకవర్గంలో వైసిపి టికెట్టు ఎవరికి దక్కుతుంది, టిడిపి టికెట్టు ఎవరికి అనే విషయం తీవ్ర చర్చనీయాంశం అయింది. వైసిపి నుండి కొత్త వ్యక్తి తెరపైకి రావడంతో ఒక వేళ ఆయనకే టికెట్టు దక్కితే ఇక రెండవ సారి నో చాన్స్ అనే పదం నిజం అవుతుంది.







## అత్యవరస విభాగాన్ని పరిశీలించిన కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి



**కర్నూలు అర్బన్, జనవరి 9, ప్రభుతవార్తః** అత్యవసర విభాగంలో వున్న రోగులను పరామర్శించి వారి బాగోలను కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ఎస్‌పిసింగ్ బగేల్ అడిగి తెలుసుకున్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్యశాఖ సహాయమంత్రి అత్యవసర విభాగంలో రోగులను పరామర్శించారు. అక్కడే ఉన్న పెషెంట్‌తో సంబాషిస్తు మీరు ఏ ఊరి నుండి వచ్చారు. మీ పేరు ఏమిటి ఏ సమస్యతో ఇక్కడ చేరినారు, ఇక్కడ వస్తువులు ఎలా ఉన్నాయి, డాక్టర్లు ట్రీట్‌మెంటు ఎలా ఇస్తున్నారని ప్రశి ్నంచారు. పెషెంట్ స్పందిస్తు నా పేరు ప్రేమ్ నాయక్ రంగశాలపల్లి మైలవరం మండలం కడప జిల్లా నివాసిని డిసెంబరు 26న మాఊరి నుండి వేరే ప్రాంతానికి వెళ్తుండగా బైక్ యాక్సిడెంట్ జరగడంతో వెంటనే కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ఇక్కడ వున్న వైద్యులు చాల బాగ వైద్యం ఇస్తున్నారని వైద్యం ఇవ్వడంతో పాటు మెడిసిన్స్‌ల ఇస్తున్నారని మౌలిక సదుపాయాలు కూడ బాగున్నాయన్నారు. అనంతరం ఇన్వర్డు, అవుట్‌వర్డు పెషెంట్లను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటరంగారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర, డిప్యూటి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.పి సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపల గ్రామంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన..

**కర్నూలు జనవరి 9, ప్రభుతవార్తః** కర్నూల్ మండలంలోని పసుపల గ్రామంలో మంగళవారం రోజున భారత్ వికాస్ యాత్రలో భాగంగా కేంద్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యపాల్ సింగ్ బాగల్ నా ఊరు నా జెండా కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి మీసాల.ప్రేమ్ కుమార్, సద్దల మధు కిషోర్, భూపన మధు,శివ నాయుడు, నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీశైలం జలశయం భద్రతపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆరా..!



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి09, ప్రభాతవార్త** భహుళార్ధ సాదక ప్రాజెక్టుగా పేరుగాంచిన శ్రీశైలం జలశయం భద్రతపై మంగళవారంనాడు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు వై.కే.హండ, వినోద్ వర్మక్షేత్రస్థాయిలో ఆరాతీసారు. ఈక్రమంలోనే జలశయం వద్దకు చేరుకున్న ప్రతినిదుల బృదంకు సిఈ కబీర్‌బాషా, డ్యాం ఎస్.ఈ శ్రీరామ చంద్రమూర్తి సాదర స్వాగతం పలికారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో పాటు శ్రీశైలం జలయం సందర్శనకు చేరుకున్న వారిలో సి.డబ్ల్యు.సి అదికారులు అతుల్ యాప, అఖిలేష్‌కుమార్‌లు ఉన్నారు. ఇరు ప్రతినిధులు జలశయంను నలుచేరుగుల కలియతిరిగి పరిస్థితిని సమీక్షించారు. ఈ నేపధ్యాంలోనే 2009 వ సంవత్సరంలో శ్రీశైలం డ్యాంకు వరద నీటి ప్రవాహం పోటేత్తిన నేపథ్యాంలో అప్పుడు దెబ్బతిన్న కుడిగట్టు కొండ చరియలు, రహదారులు పునరుద్ధరించాలని సి.డబ్ల్యు.సి శ్రీశైలం డ్యాం అదికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. ఈక్రమంలోనే బృదం సభ్యులు డ్యాం నిటినిల్వాలు, గేట్ల పనితీరు, ఆనకట్ట ముందు బాగం యాప్రాన్ ప్లంజ ్పూల్‌ను, వరదల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలు తదితర వంటి అంశాలపై సమీక్షలో ఆరా తీసారు. కాగా డ్యాం దిగువబాగన ఉన్న గ్యాలరీకి వెళ్లి డి వాటరింగ్ విధానాన్ని కూడ పరిశీలించారు. జలశయం భద్రత పరమైన నిర్వహణా పనుల నిమిత్తం ప్రపంచ బ్యాంకు నిధులు 70శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం నిధులు డ్రిప్ పథకానికి కేటాయించనున్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యన ఒప్పందం జరిగినట్లు ఇంజనీర్లు వివరిస్తున్నారు. ఆనకట్ట నిర్వహణా మరమత్తు పనుల ప్రక్రియ వేగవంతపరిచే దశలో పరిశీలన చేయడం జరిగింది.

## వివాహిత, అవివాహిత మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు

**ఆత్మకూరు జనవరి9,ప్రభాతవార్త:** సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, బెదరింపులు, బ్లాక్‌మెయిలింగ్, అశ్లీలచిత్రాలతో వివాహిత, అవివాహిత యువతుల జీవితాలతో చలగాటం ఆడుతూ మరో వైపు మహిళలపై పెరుగుతున్న అత్యచారాలను అరికట్టడంలో అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు. చదువురాని మూర్ఖుడు చేస్తే ఓ అర్థం ఉంటుంది. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నేటి సమాజంలో కీచకుడిల వ్యవహరిస్తూ కళ్లు మూసుకోని కామాందులకే పరిమితమైన యువతరంపై ప్రత్యేక కథనం.. ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేక ఇళ్ళకే పరిమితమై మహిళల జీవితాలతో చలగాటం ఆడుతున్న కొందరు కీచకులు అత్యాచారాలకు వడికడుతూ ప్రాణాలకు సహితం లెక్కచేయకుండా కుటుంబాలను సర్వ నాశనం చేస్తున్నారు. ఆత్మకూరు పోలీసు డివిజన్ పరిధిలో కరివేన గ్రామంలో ఓ మహిళ మొక్కజోన్న పొలంలో పనిచేసుకుంటుంటే ఓ కామాందుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మరో కామాందుడు ప్రేమపేరుతో వివిహం చేసుకుంటానని మామ మాటలు చెప్పి మరో అమ్మాయికి వివాహం చేసుకోని ఇద్దరు పిల్లలకు తండ్రిగా ఉంటూ 15 రోజులలో పెళ్లి చేసుకోవాల్సిన ఆ వివాహిత జీవితం సర్వనాశనం చేశాడు. ఇలా చెబుకుంటూ పోతే మహిళల జీవితాలతో చలగాటం ఆడుతున్న కామాందులకు చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరో వైపు సమాజానికే మచ్చతెచ్చే విదంగా కొందరు మహిళలను అశ్లీలచిత్రాలతో తమ చరవాణిలో నిర్బందించి ఇష్టానురాజ్యంగ బ్లాక్‌మెయిల్ చేస్తూ జీవితాలు గడుపుతున్నారు. ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉంటూ విద్యార్థినీ, విద్యార్థులకు చదువులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే తప్పుదారి పడుతూ అవివాహిత మహిళల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారు. ఆత్మకూరు మండల పరిధిలో ఓ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ప్రవేట్ ఉపాధ్యాయుడు కొత్తపల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన మహిళను బ్లాక్‌మెయిల్ చేసి ఆమె జీవితంతో చలగాటం ఆడుతున్న తీరు త్వరలోనే వెలుగులోకి రానుంది. మరో వైపు చట్టాని చేతిలోకి తీసుకోని ఒక వైపు న్యాయం చేశామంటున్న దళారుల దందా రోజు రోజుకు మితిమిరి పోతుందని చెప్పవచ్చు. సమాజంలో మహళలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే నాదుడే కరవైయ్యారని చెప్పవచ్చు. కనీసం వివాహిత, అవివాహిత మహిళల సమస్యలు వినే స్థితిలో అధికారులు లేకుండా పోయారని చెప్పవచ్చు. అత్యాచారాలు, బ్లాక్‌మెయిల్, బలవంతపు కిడ్నాప్‌లు ఇలా రకరకాలుగా అసాంఘిక కార్యకాలపాలపై కీచకుల రాజ్యం అడ్డు ఆదుపు లేకుండా పోతుందని మహిళ సంఘాలు వాపోతున్నాయి. అత్యాచారానికి వడికట్టిన కీచకులపై పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోని మహిళ బాదితులకు న్యాయం చేయకపోతే మహిళ సంఘాల ఆద్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్దమవుతున్నట్లు సమాచారం.

## జిల్లా పరిసితులపై బిసి చంద్రబాబు అరా



**కోవెలకుంట్ల,జనవరి 9,ప్రభాతవార్త :** న oదా ్యల జిల్లా ఉన్న రాజకీయ ఇతర సమస్యలపై బిసితో ప్రతిపక్షనేత నారాచంద్రబాబునాయుడు వేదికపైనే చర్చించారు. మంగలవారము రా కదలిరా కార్యక్రమంలో బాగంగా నంద్యాల జిల్లా అళ్లగడ్డలో బారీ బహిరంగ సభ నిర్వహించారు. అందులో బాగంగా జిల్లా నలుమూలలనుండి తెలుగు దేశం నాయకులుచ కార య్యకర్తలు కదలి రావడముతో సభపూర్తిగా విజయవంతము అయింది. అయితే అదేసమయంలో చంద్రబాబు నాయుడు బిసితోమ పలు అంశాలను చర్చించినట్లు సమాచారము ముఖ్యంగా ఇక్కడి ఎవిని నివారించడము., అలాగే జనసేప కన్వినరు ఇరిగెలను పిలువక పోవడముతో అనే పలు అంశాలపై చరి ్చంచగా స్థానిక పరిస్థితుల చంద్రబాబుకు వివరించినపట్లు తెలుస్తోంది.

## నిజాలను నిర్బయంగా వ్రాసే పత్రిక వార్త




**కోవెలకుంట్ల,జనవరి 9,ప్రభాతవార్త :** సమాజములో జరిగే అన్యాయాలను ఎప్పటి కప్పుడు పార్టిలకు అతీతంగా ప్రచురిస్తున్న ఏకైన పత్రిక వార్తనేనని కోవెలకుంట్ల సబ్ రిజిష్టా సర్వేశ్వరయాదవ్ అన్నారు. సోమవారము 2024 వార్త క్యాలెండరును నంద్యాల వార్త బ్యూరో సుబ్బరాయుడు నేతృత్వంలో అవిస్కరించారు. ఈసందర్బముగా సబ్ రిజిష్టారు సర్వేశ్వరయదవ్ మాట్లాడుతూ నిత్యము సమాజములో జరిగే వాటిని ఎలాంటి పక్షపాతము లేకుండా జాతీయ తెలుగు దిన పత్రిక అయిన వార్త ప్రచురిస్తున్నదని చెప్పారు,నిజాలను నిర్బయంగా ప్రచురిస్తున్నదని అన్నారు.

## అక్రమ మద్యంపై సెబ్ పోలీసుల దాడులు



**ఆదోనిటౌన్, జనవరి09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని లక్ష్మినారాయణ అనే వ్యక్తి 48 కర్ణాటక మద్యం ప్యాకెట్లు కలిగి ఉండగా గుర్తించి, అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ మంగళవారం విలేకరులకు తెలిపారు. అలాగే అలాగే ఇందిరానగర్‌లో దాడులు నిర్వహించగా ఎం.లక్ష్మి అనే మహిళ తన వద్ద ఒక బిందెలో 15 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా గుర్తించి ఆమెను అరెస్టు చేసినట్లు చెప్పారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇందిరానగర్‌లో ఎల్లమ్మ, దుర్గాప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యం అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఏపీ లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ ఎస్టిమెట్ చైర్మన్ పూజలు

**మహానంది, జనవరి 9, ప్రభుతవార్త॰** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ లెజిస్ట్రేటివ్ ఎస్టిమెట్ చైర మ్మన్ కళావతి, కమిటీ సభ ్యలు వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితుల అశీర్వవచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల జైల్‌భరో



**నంద్యాల టెక్కె, జనవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో గత ఏడురోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మంగళవారం జైల్‌భరో కార్యక్రమం చేపట్టారు. ప్రజాసంఘాల నాయకులతో కలిసి పారిశుధ్య కార్మికులు తహశీల్దారు కార్యాలయం సర్కిల్‌లో నిరసన చేపట్టి జైల్‌భరో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో చేస్తున్నప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే విస్మరించడం శోచనీయమన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో మున్సిపల్ కార్మికులకు ఎంత వేతనం ఇచ్చినా తక్కువేనని తాను అధికారంలోకి రాగానే వారందరిని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని పర్మినెంట్ చేయకుండా వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడానికి వెనుకాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు పి.సుంకయ్య, ఎస్.బాబాఫకృద్దీన్, మోట రాముడు, సుబ్బరాయుడు, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్‌తో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 16న రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు

-17 నుండి పొట్టెళ్ళ పోటీలు

**బండిఆత్మకూరు, జనవరి 9, ప్రభాతవార్త॰** మండలంలోని పెద్ద దేవులాపురం గ్రామంలో శ్రీశ్రీమునిమంద లింగమయ్యస్వామి పెద్ద బాదుల్లా, చిన్నబాదుల్లా స్వామివార్ల సరిగెత్తు మరియు సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ నాయకులు కృష్ణనాయక్ తెలిపారు. ఈసందర్భంగా కృష్ణనాయక్ మాట్లాడుతూ ప్రతిసంవత ్సరం లాగా ఈసంవత ్సరం కూడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దబాదుల్లా, చిన్నబాదుల్లాస్వామి మరియు సంక్రాంతి పర్వదినం సందర ్భంగా రెండు విభాగాలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దబండ విజేతలకు మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.12 వేలు ఇస్తున ్నట్లు తెలిపారు. అదేవిధంగా 6 పండ్ల విభాగంలో చిన్నబండ లాగు విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.8 వేలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. పోటీల్లో పాల్గొనే ఎద్దుల యజమానులు ప్రవేశరుసుం జతకు రూ.1000లు చొప్పున చెల్లించి 16న ఉదయం 9 గంటల లోపు నమోదుచేసుకోవాలని తెలిపారు. అలాగే 17వ తేది నుండి పొట్టెళ్ళ పందెములు కూడ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 15 తులాల వెండి, రెండవ బహుమతి 12 తులాలు, మూడవ బహుమతి 8 తులాల వెండి విజేతలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈజాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈఉత్సవాలను జిల్లా, రా ష్ట్ర, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. వివరాలకు సెల్‌నం.9948383592 సంప్రదించాలన్నారు.

## ఆడుదాం ఆంధ్రా దుస్తుల పంపిణీ




**చాగలమర్రి, జనవరి9, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు క్రీడా దుస్తులను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ, పరిపాలనాధికారి నాగమణిలు మంగళవారం క్రీడాకారులకు, కెప్టెన్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా మండల కేంద్రంలో మండల క్రీడా పోటీలు నేటి నుంచి జరుగుతున్నయన్నారు. క్రీడా దుస్తులు ధరించి క్రీడలను ప్రారంభించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేయాలని ఆలోచించడం జరిగిందన్నారు. చాగలమర్రిలోని ఐదు సచివాలయాల్లో మండల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి, కెప్టెన్లకు క్రీడా దుస్తులు అందజేసు ్తన్నామని తెలిపారు.

## ప్రజాసంకల్పయాత్రకు 5 సంవత్సరాలు

-ప్రజల కష్టాలు ఎరిగిన వాడు జగన్



**నంద్యాల క్రైం, జనవరి 9, ప్రభాతవార్త॰** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 5 సంవత ్సరాలు పూర్తికావస్తుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నంద్యాలో ్ల సంకల్పయాత్రపై ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా డా.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యే కేక్ కట్‌చేసి నాయకులకు, పార్టీ శ్రేణులు అభిమానులు, కార్యకర ్తల మధ్య వేడుక చేశారు. వైయస్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనాడు ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను కళ్లార చూశాడు, విన్నారు గైకొన్నారు. వారికి అండగా నిలిచి జీవితాల్లో వెలుగు నింపేందుకు నవరత్నాలు అమలుచేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా అనేక హామిలను తూచతప ్పకుండా అందించారన్నారు. రాష్ట్రంలో అన్నిప్రాంతాలను అభివృద్ధి చేశారన్నారు. సామాజిక సాధికారత సాధించిన ముఖ్యమంత్రికి అండగా నిలవాలని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర మ్మన్ గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి, దేశం సుధాకర్‌రెడ్డి, బెస్త చంద్రశేఖర్, సుబ్బరాయుడు, పందు, లక్ష్మీనారాయణ, అప్కోడైరెక్టరు సుబ ్బరాయుడు, వైసీపీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బూజునూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం




**గడివేముల, జనవరి09, ప్రభా తవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని బూజునూరు గ్రామంలో మంగళవారంనాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని చెప్పారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ఆరోగ్య సురక్ష దోహదం చేస్తుందన్నారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ బూజునూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో 357 ఓపీలు వచ్చాయని, వారికి వైద్యం అందించి వారికి మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, డాక్టర్ ఎండీ ఫిరోజ్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ సందీప్, ఆప్తమాలమిక్ ఆఫీసర్, పీఈ వరప్రసాద్, ఎంపీహెచ్‌ఓ మహేశ్వర్‌రెడ్డి, పీహెచ్‌ఎన్, సూపర్‌వైజర్‌లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల ధర్నాతో స్థంబించిన ట్రాఫిక్



**నందికొట్కూరు,జనవరి 9,ప్రభాతవార్త:** గత 29 రోజులుగా తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతు సమ్మెబాట పట్టారు. అందులో భాగంగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్తానిక ఐసిడియస్ కార్యాలయం నుండి అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి పటేల్ సెంటర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు మానవహారం చేశారు. దీంతో పటేల్‌సెంటర్ ట్రాఫిక్ స్థంభించి పోవడం వలన వాహనాదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సంధర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు మాట్లాడుతు 29 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పంధించడంలేదని, ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సి.యం.జగన్‌మోహన్‌రెడ్డిని కోరుతున్నామని, ఆయన ఏమాత్రంం పట్టించుకోవడంలేదని, మంత్రులు నామమాత్రపు చర్చలు జరిపి మాపై నిందలు వేస్తున్నారని వారు ఆరోపించారు. అనంతరం అందరు స్వచ్చంధంగా పోలీసు స్టేషన్ చేరుకొని జైల్‌భరో కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, కె.బాస్కర్‌రెడ్డి, బెస్తరాజు, పక్కీర్‌సాహెబ్, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.మదార్‌బీ, కుర్షిద్‌బీ, రాజేశ్వరీ, ఉమాబేబి, యశోధ, అనురాధ, రంగనాయకమ్మ, కాత్యాయని వివిధ మండలాల నుండి వచ్చిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు గుంజిళ్లు తీస్తూ వినూత్న నిరసన

**వెల్దుర్తి, జనవరి9, ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్లకై గత 29 రోజులుగా సమ్మె చేసు ్తన్న అంగన్‌వాడీలు మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో గుంజిళ్లు తీస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వమని ప్రభుతా ్వన్ని కోరుతున్నామన్నారు. తాము రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిమాండ్ల పరిష్కారానికి సమ్మెలో ఉన్నామన్నారు. అయితే ప్రభుత్వం తమపై ఎస్మా చట్టం ప్రయోగించేందుకు జిఓ నెంబర్2 తీసుకురావడం చాలా బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. వీరి సమ్మెకు ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామితో కలిసి చిరువ్యాపరస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు, హేస్సేన్, ఇబ్రహీం, సాధిక్, అనిల్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం నాయకులు ఈదమ్మ, చాందినీ, అంగన్‌వాడీలు వరలక్ష్మి, విజయలక్ష్మి, శిరీష, మహాబూబ్‌బీ, సరస్వతి, రామలక్ష్మి, హెబ్సి బా, రేణుక, షమీనా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



**ఆదోనిలీగల్, జనవరి09, ప్రభాతవార్త;** గత 29 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతోనే ఆరోగ్యం



**చాగలమర్రి, జనవరి9, ప్రభాతవార్త:** మండలంలోని మద్దురు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండల వైద్యాధికారి ఇమ్రాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమ్రాన్, వైద్యులు మద్దురు, బ్రాహ్మణపల్లె గ్రామాల ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక వైద్యులు డాక్టర్ దినేష్, డాక్టర్ అనూష, షేక్ ఇమ్రాన్‌లు పలు రకాల వ్యాధులను పరిక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న కొందరి రోగులను ఆళ్లగడ్డ, నంద్యాలకు రెఫర్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న అద్దాలను కొంత మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ ్యక్షుడు దస్తగిరి, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రామలింగారెడ్డి, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, ఫార్మాసిస్ట్ రాజేష్, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసుల నాయక్, తేజశ్వని, భాగ్యలక్ష్మిబాయి, కార్యదర్శి మనోజ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార ్యక్రమానికి సర్పంచ్‌లను, ఎంపిటిసిని పిలవకపోవడం కొసమెరుపు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం




**ఆదోనిలీగల్, జనవరి09, ప్రభాతవార్త;** విజయవాడలో మంగళవారం చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన యూటీఎఫ్ నాయకులను, కార్యకర్తలను అక్రమగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్, కళ్యాణ మండపాల్లో పెట్టడాన్ని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప ఖండించారు. మంగళవారం యూటీఎఫ్ ఆదోని ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి భ్రుత్వం అవకాశం ఇవ్వకుండా ధర్నా చేయడానికి సిద్ధమైన నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వంలో ధర్నా చేయడానికి అందరికీ అవకాశం ఇచ్చి ఉపాధ్యాయులకు ధర్నా చేయడానికి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు శేఖన్న, నారాయణ, కృష్ణుడు, మల్లయ్య, లింగన్న, సుధాకర్, రాముడు, రంగన్న, వీరన్న, రాజా, హుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాదయాత్ర స్ఫూర్తితోనే జగనన్న పాలన



**కొలిమిగుండ్ల, జనవరి9, ప్రభా తవార్త:** ప్రజా సంకల్పయాత్ర పేరిట ప్రతిపక్ష నేతగా సుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పాదయాత్ర స్ఫూర్తి తోనే జనరంజక పాలన సాగిస్తున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రతిపక్ష నేతగా ప్రజాప్రస్థానం పేరిట జగనన్న ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొలిమిగుండ్ల వైసీపీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల మండల యువజన సంఘం అధ్యక్షులు పేరం నంద కిషోర్‌రెడ్డితో కలిసి జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేపట్టని విధంగారాష్ట్ర వ్యాప్తంగా 3648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న నేతగా జగన్ నాడు చరిత్ర సృష్టించారని జెడ్పీ చైర్మన్ అన్నారు. పాదయాత్ర సందర్భంగా రైతులు, రైతు కూలీలు, చిరు వ్యాపారులు, డ్వాక్రా మహిళలు, ఉద్యోగులు, వృద్ధులు ఇలా అనేక వర్గాల సమస్యలను స్వయంగా తెలుసుకుని అధికారం చేపట్టిన అనంతరం వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నరన్నారు. పాలనను ప్రజల వద్దకే తీసుకురావాలన్నా సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ముందు చూపుతో శ్రీశైలం నుండి గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లల్లో నీటిని నింపుకుని రైతుల పంటలను కాపాడడం జరిగిందన్నారు. ఎస్సార్బీసీ, జీఎన్ఎస్ఎస్ కాలువల ద్వారా రైతులకు నీరు అందించి అండగా నిలిచినట్లు తెలిపారు. స్థానిక ప్రతిపక్ష నాయకుడు బీసీ జనార్ధన్‌రెడ్డి అవుకు టన్నెల్ ప్రారంభం పట్ల అవివేకంగా మాట్లాడరని ప్రస్తుతం దాని ద్వారానే నీరు అందించడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని చిరువ్యాపారులకు జగనన్న తోడుతో అండగా నిలిచారన్నారు. నంద్యాల జిల్లాల్లో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రత్యేక చొరవతో ఐడీటీఆర్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేవలం మన జిల్లాలో మాత్రమే ఈ ట్రైనింగ్ సెంటర్ ఉందన్నారు. నిరుద్యోగులు ఇక్కడ ట్రైనింగ్ తీసుకుని తమ ఉపాధిని మెరుగుపరుచుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఉప్పలూరు కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు బిగాల వెంకటసుబ్బయ్య, మబ్బు శివరామసుబ్బారెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, కోట జగమేశ్వరరెడ్డి, నాగిశెట్టిపల్లి సర్పంచ్ ఈశ్వరయ్య, వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల మల్లేష్, బాబ్జీ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోలుకల్లు గ్రామంలో ఉరుసు



**సిబెళగల్, జనవరి9, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని పోలుకల్లు గ్రామంలో 55వ ఉరుసు ఎ షరీఫ్ వారి ఉరుసు మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని హజరత్ షేక్కర్‌షావలి సాహెబ్, హజరత్ షేక్‌షావలి సాహెబ్‌ల దర్గాల్లో ఈనెల 11వ తేది గురువారం రాత్రి 7గంటలకు గం ధం, 12వ తేది శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఉరుసు, 13వ తేది శనివారం సాయంత్రం 6గంటలు జియారత్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. కావునా భక్తులందరూ ఉరుసు మహోత్సవాల్లో పాల్గొని దేవుడి ఆశీస్సులు పొందాలని వారు సూచించారు.

## కర్నూలు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**కర్నూలు న్యూసిటీ, జనవరి 9, ప్రభాతవార్త:** వచ్చే ఎన్ని కల్లో కర్నూలు నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎస్‌డిపిఐ పార్టీ అసెంబ్లీ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు. ఈసందర్బంగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ పట్టణ అధ్యక్షులు అషాఫ్ అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ ఖలీల్ పర్యవేక్షణలో కర్నూలు ఎమ్మెల్యే నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కర్నూలు అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్‌గా ఎం వకీల్ అహమ్మద్, జాయింట్ కన్వీనర్ ఎండి ఖాదర్, ఏడుగురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో ఎస్‌డిపిఐ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సిద్దం కావాలని కోరారు.

## రా కదలి రా సభకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు



**బేతంచెర్ల, జనవరి9, ప్రభా తవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డలో నిర్వ హించిన రా కదలి రా బహి రంగ సభకు బేతంచెర్ల మం డలం నుండి టీడీపీ నాయ కులు, కార్యకర్తలు మండల కన్వీనర్ యల్ల నాగయ్య, షేక్షా వలి చౌదరి, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుండి వాహనాల్లో బేతంచెర్లకు చేరుకుని అనంతరం తరలివెళ్లడం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ 2024లో టీడీపీ విజయం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. వారితోపాటు టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాయక్, క్రిస్టియన్ మైనార్టీసెల్ కార్యదర్శి మేకల నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్, పట్టణ బీసీసెల్ అధ్యక్షులు లోకేశ్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయకమిటీ అధ్యక్షులు ఉన్నం సుధాకర్, కౌన్సిలర్లు రామగోపాల్, రామాంజనేయులు, నాయకులు తిరుమలేష్ చౌదరి, రామ్మూర్తి, ఆవుల రామకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర విజయయాత్రగా సాగుతుంది



**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** వికసిత్ భారత్ సంకల్పయాత్ర విజయయాత్రగా సాగుతుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె అసెంబ్లీ పరిధిలో సంజామల మండలం ముక్కమల్ల గ్రామంలో ప్రధాని నరేంద్రమోఢీ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం కోసం వికసిత్ భారత్ అనే పేరుతో దేశం మొత్తం సంకల్పయాత్ర జరుగుతుంది. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి అధ్వర్యంలో బనగానపల్లె అసెంబ్లీ ఇంచార్జి బివి సుబ్బారెడ్డి సమక్షంలో ముక్కమల్ల గ్రామానికి యాత్ర వచ్చిందన్నారు. ముఖ్య అతిథిగా హాజరయిన కర్నాటకకు చెందిన రాజ్యసభ సభ్యుడు కబాడీ ఈరన్న, బైరెడ్డి శబరిలు ప్రధాని నరేంద్రమోఢీ సంక్షేమ కార్యక్రమాలు చాల చక్కగా వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి శివన్నయాదవ్, మండల అధ్యక్షులు సంజామల చిన్నయాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న, జిల్లా కార్యదర్శి శిల్పజ్యోతిరెడ్డి, మహిళా లీడర్ శాంతి, బిజెపి మండల అధ్యక్షులు బనగానపల్లె మండల అధ్యక్షులు యాదగిరి, అవుకు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్‌లు పాల్గొన్నారు. కోవెలకుంట్ల బిజెపి మండల అధ్యక్షులు రవితేజరెడ్డి స్వగృహంలో అతిధ్యాన్ని స్వీకరించారు. సుబ్బయ్య, సంజామల మండల పెద్దలు వెంకటరమణారెడ్డి, ఎండిఓ నాగకుమార్‌లు అధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేశారు.

## శ్రీసుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి09, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమార స్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## స్కాలర్స్ రియో హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని స్కాలర్స్ రియోహైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం భోగిమంటలు, రేగిపళ్ళతో కార్యక్రమాలతో పాఠశాల ఆవరణంలో పల్లెటూరి వాతావరణం నెలకొంది. హారిదాసుల వేషధారణ, గంగిరెద్దుల కోలాహలం, సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో హోరెత్తించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేలా రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణం ఉట్టిపడింది. అనంతరం చిన్నారులకు బహుమతులను పాఠశాల డైరెక్టర్ కాలూరి శివప్రసాద్, కరస్పాండెంట్ శ్రీమతి కాలూరిలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లపై నివేదికలు తయారుచేయండి

**- డిఎస్‌పి సీతారామయ్య ఆదేశం**



**మంత్రాలయం, జనవరి 9, ప్రభాతవార్త:** మంత్రా లయం నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌ల పరిస్థితిపై నివేదిక తయారుచేసి ఇవ్వాలని డిఎస్‌పి సీతారామయ్య అధికారులను ఆదేశించారు. మం గళవారం మంత్రాలయంలోని పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గస్థాయి సెక్టోరియల్ అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం, మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లోని గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ బూత్‌లలో కనీస అవసరాలయిన తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సౌకర్యం, ఫర్నిచర్‌లు తదితర సౌకర్యాలు ఉన్నాయా లేదా వివరాలు సేకరించాలన్నారు. పోలింగ్ బూత్‌లలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియజేయాలన్నారు. సెక్టోరియల్ అధికారి, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరితగతిన నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం, కోసిగి సిఐలు శ్రీనివాసులు, ప్రసాద్, ఈడిటి శశిశేఖర్, ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్‌బాబు, మహేష్‌కుమార్, సతీష్‌కుమార్ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## నేటినుండి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం - ఎంపిడిఓ బివి.రమణ



**పగిడ్యాల, జనవరి 9, ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో బుధవారం ఉదయం 9గంటలకు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు మండల స్థాయిలో ప్రారంభించడం జరుగుతుందనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ అన్నారు. మంగళవారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ మాట్లాడుతూ క్రీడాపోటీలకు సచివాలయం స్థాయిలో గెలుపొందిన క్రికెట్ ,వాలీబాల్, బ్యాడి మ్మంటన్, కబడీ, ఖో-ఖో క్రీడాకారులు పాల్గొంటారన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవతం చేయాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ కోరారు.

## రీ సర్వే సమస్యలను పరిష్కరిస్తాం - తహసీల్దార్



**కొలిమిగుండ్ల, జనవరి9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల్లో చేపట్టిన భూ రీసర్వే పనుల్లో రైతులకు ఎదురైన సమస్యలను పరిష్కరిస్తామని కొలిమిగుండ్ల మండల తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శివాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో రైతుల సమస్యలను అర్జీ రూపంలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం రీ సర్వే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపడుతుందని తహసీల్దార్ అన్నారు. మొదటి విడతగా కొలిమిగుండ్ల మండలంలో మూడు గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తిచేసి సరిహద్దురాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు, మూడు విడతల్లో మరో ఎనిమిది గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. మీర్జాపురం గ్రామంలో 1202 ఎకరాల విస్తీర్ణంలో 175 మంది రైతులకు సంబంధించిన పొలాల్లో రీ సర్వే పూర్తిచేశామన్నారు. కొలిమిగుండ్లల్లో 2619 ఎకరాల్లో 381 మంది రైతుల పొలాలు, బి తాడిపత్రిలో 3086 ఎకరాల్లో 979 మంది రైతులు, బెలుంలో 2896 ఎకరాల్లో 534మంది రైతులు, కోటపాడులో 3973 ఎకరాల్లో 387 మంది రైతులు, బెలుం శింగవరం గ్రామంలో 1912 ఎకరాల్లో 536 మంది రైతులు, ఎస్ చెన్నంపల్లె గ్రామంలో 976 ఎకరాల్లో 175 మంది రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే పూర్తి చేసినట్లు తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్ వెల్లడించారు. మిగిలిన గ్రామాల్లో సైతం త్వరలో రీ సర్వే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సరిత, వీఆర్వో భార్గవి, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడిని నమ్మే స్థితిలో ప్రజలు లేరు



**గడివేముల, జనవరి09, ప్రభాతవార్త;** మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, బాబు ష్యూరిటీ అనేది మోసానికి గ్యారెంటీ అని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరప శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారంనాడు ఆళ్లగడ్డలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడం కోసం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. రైతులకు నీరు అందడంలేదని చెప్పడం ఎంతవరకు నిజమని, ప్రతి రైతన్న పొలాలకు కేసీ కెనాల్ ద్వారా నీరు అందుతున్న విషయం తెలుసునని చెప్పిపరు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారనని, 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని మరోసారి ప్రతిపక్షంలో కూర్చోబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో బంగారు రుణాలపై రుణమాఫీ చేసి బాండ్లను ఇళ్లకు వచ్చేలా చూస్తానని చెప్పి ఇప్పించకుండా మాట తప్పాడన్నారు. చంద్రబాబు చెప్పే అబద్ధపు బూటకపు మాటలను ప్రజలు నమ్మరన్నారు. వైసీపీ తిరుగులేని మెజార్టీతో ఈ ఎన్నికల్లో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగనన్న వైపే ప్రజలు ఉన్నారన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు దేశానికి ఆదర్శం



**పెద్దకడబూరు, జనవరి 9, ప్రభాతవార్త:** విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తుఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు దేశానికే ఆదర్శమని వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ రామాంజినేయులు, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ముక్కరన్నలు అన్నారు. ఈనెల 19న అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దాదాపు రూ.405 కోట్లతో అంబేద్కర్ విగ్ర హాన్ని నిర్మించి ఎస్‌సి, ఎస్‌టి. బిసి, మైనార్టీల స్థాయి పెంచారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యా ంగం వల్లనే అన్ని వర్గాలవారు చట్టసభల్లో ఉన్నారన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్‌ఆచారి, పూజారి ఈరన్న, అర్లప్ప, వీరేష్ పాల్గొన్నారు.

## తెదేపాతోనే మత్స్యకారుల అభివృద్ధి



**కొత్తపల్లి, జనవరి6, ప్రభాతవార్త :** తెదేపాతోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జయసూర్య అన్నారు. నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని పాతమాడుగుల గ్రామంలో గ్రామ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, తెదేపా మెనీఫెస్టో మహాశక్తి, తల్లికివందనం, దీపం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచినీరు, ఐదేళ్ళలో పేదలకు ఆదాయం రెట్టింపు వంటి పథకాలను వివరించిఅన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోవు ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో తెదేపాకు ఆదరణ పెరిగిందని, గెలుపు జెండ ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్‌ఇంచార్జ్ లింగస్వామిగౌడు, యూనిట్ ఇంచార్జ్ రహీంఖాన్, పరమేశ్వరరెడ్డి, గడ్డంవెంకటేష్, తిక్కస్వామి, వెంకటస్వామి, శీలం లింగన్న, ఇక్బాల్, కోట్ల జీహెర్, మన్సూర్ బాషా, సుధాకర్, శ్రీనివాసులు, కరువ వెంకటేశ్వర్లు, పాలబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండలంలో ఆడుద్దాం ఆంధ్ర క్రీడలు ప్రారంభం



**ఆత్మకూరు జనవరి9, ప్రభాతవార్త:** నేటి నుంచి మండలంలో అన్ని గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా చేపట్టిన ఆడుద్దాం ఆంధ్ర క్రీడలను కొనసాగించే విదంగా చొరవ తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 19వతేదిన వరకు జరిగే ఆడుద్దాం ఆంధ్ర కార్యక్రమాలో దాదాపుగా 140 మ్యాచ్‌లు కొనసాగుతాయని వివరించారు. ఈ క్రీడలో 29మంది మహిళ క్రీడాకారులు, 69మంది పురుషులు క్రీడలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. క్రికెట్, కబడ్డి, బ్యాడి మ్మంటల్ బాల్, కోకోతో పాటు పలు క్రీడలను చేపడుతున్నట్లు వివరాలను మీడియ ముందు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులందరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోని విజయవంతం చేసే విదంగా ముందుకు రావాలని పత్రిక ముఖంగా తెలియజేశారు.

## బర్డ్స్ స్కూల్‌లో సెమీ సంక్రాంతి వేడుకలు




**చాగలమర్రి, జనవరి9, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్ రాజారావు, కరస్పాండెంట్ సిం ధూరల ఆధ్వర్యంలో సెమీ సంక్రాంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలు గు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకునే సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా గంగిరెద్దు, భోగి మంటలు, కోలాటాలు, గొబ్బెమ్మలతో కూడిన ఆటపాటలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సంక్రాంతి వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి - ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల, జనవరి9, ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాసంకల్పయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకుని నాడు ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు దాదాపు 3680కిలోమీటర్ల మేర కాలినడకన పాదయాత్ర చేసి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిందని ఆ స్ఫూర్తితో మరోమారు వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజా సంకల్పయాత్ర ముగింపు రోజును పురస్కరించుకుని ఎంపిపి, నగర పంచాయతీ చైర్మన్ కేక్‌కట్ చేసి సమావేశం నిర్వహించారు. నాడు ప్రజల సమస్యలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు వాటన్నింటిని పరిష్కరించి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అన్ని రకాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోను సర్వతోముఖాభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, వాల్మీకి సంఘం డైరెక్టర్ మురళీకృష్ణ, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టిడిపి నేత మృతి



**ప్యాపిలి జనవరి9(ప్రభాతవార్త ):** ప్యాపిలి మండలంలోని కలుచట్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎన్.రామచంద్రుడు(60) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. కర్నూలులోని గౌరిగోపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. రామచంద్రుడు మృతికి టిడిపి నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. రామచంద్రుడు మృతికి పారిశ్రామికవేత్త ఎర్రగుంట్లపల్లెబత్తుల రమేష్‌రెడ్డి సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రుడు మృతి వల్ల క్రమశిక్షణ కలిగిన నాయకున్ని కోల్పోయామని, స్నేహభావంతో మెలిగిన రామచంద్రుడు మృతి తమ కుటుంబానికి తీరని లోటని, రామచంద్రుని కుటుంబానికి చేయూతగా నిలుస్తామని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి
# క్షేత్రస్థాయి సమస్యలు



**కర్నూలు, జనవరి 09, ప్రభాతవార్త :** ఆర్థిక పరమైన అంశాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ / పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. కళావతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక అంచనాలకు తగినట్లు పనులు జరుగుతున్నాయా, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న అంశాలను కమిటీ పరిశీలించడం జరుగుతుందన్నారు..బడ్జెట్ కేటాయింపు తర్వాత కాంట్రాక్టర్లు జాప్యం చేయకుండా పనులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పంచాయతీరాజ్ శాఖకు రోడ్ల నిర్మాణంలో భాగంగా గ్రామాల పేర్లు, ఉండే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని, రోడ్ మార్కింగ్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా సమీక్ష లో భాగంగా జల్ జీవన్ మిషన్ కింద గ్రామాల్లో పైప్ లైన్ వేసేటపుడు ప్రజల సలహాలు తీసుకొని పనులు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో రాత్రింపగళ్లు వీధి దీపాలు వెలుగుతూ ఉంటున్నాయని, అందువల్ల కరెంట్ చార్జీలు ఎక్కువగా వచ్చి పంచాయతీలకు ఖర్చు ఎక్కువ అవుతుందని, అలా కాకుండా ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ పకడ్బందీగా అమలు చేసినట్లయితే అనవసరంగా కరెంట్ కి అంత డబ్బులు వృధా చేయకుండా, ఆ డబ్బులను ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చుని, ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు అండగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం,ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులు, నెలకొన్న ఇబ్బందులను గురించి కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కమిటీ చైర్మన్ అధికారులకు తెలియజేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రెటరీ భిక్షం, సెక్షన్ ఆఫీసర్ కాశి రెడ్డి, ఎఎస్ఓ ఉమేష్ చంద్ర, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ లిఫ్టు పనుల్లో ..
# అంతా రహస్యం





■ పర్యావరణ అనుమతులు లేకుండా పనులు ముమ్మరం

■ సమాచారం ఇవ్వకుండ దాటవేస్తున్న అధికారులు

**జూపాడుబంగ్లా, జనవరి 9,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలతోపాటు చెన్నై తాగునీటి అవసరాలు తీర్చేందుకు వీలుగా రాయలసీమ ఎత్తిపోతల పథకం తొలిదశ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా జూన్ మధ్య నుంచి జూలై మధ్య వరకు జలాశయాల్లో అవసరైన నీరు అందుబాటులో లేక తాగునీటికి ఇబ్బంది ఎదురవుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు శ్రీశైలం నుంచి 59 టిఎంసీల నీటి లిప్టు ద్వారా ఎత్తిపోయాలి. అందుకోసం రోజుకు 2913 క్యూసెక్కుల నీళ్ల అవసరం. ఈ క్రమంలో రాయలసీమ ఎత్తిపోత పథకంలో తొలుత ఆరు పంపులను 32 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టాలని జలవనరుల శాఖ పాలనామోద ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ కరువు నివారణ పథకం కోసం రూ.3,825 కోట్ల నిధులతో శ్రీశైలం నుంచి 800 అడుగుల నీటి మట్టం నుంచి నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా 2020 మే నెలలో పాలనామోదం ఇచ్చింది. శ్రీశైలంలో 880 అడుగులకు ఎగువన నీటి మట్టాలు ఉన్నపుడు మాత్రమే పోతిరెడ్డిపాడు నుంచి పూర్తిస్థాయిలో నీళ్లు తీసుకోవడం వీలవుతుంది. శ్రీశైలం జలాశయంలో వరద రోజులు ఎప్పటికి కపుడు తగ్గిపోతూ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏపి కేటాయించిన నీటి కేటాయింపులకు తగ్గట్టుగా నీటిని తీసుకోవడం సాధ్యం కావడం లేదు. కృష్ణా పరీవహకంలో ఎగువ రాష్ట్రాలు ఇష్టారీతిన నీళ్లు వినియోగించు కోవడం,పక్క రాష్ట్రాలు 800 నీటి మట్టం నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకుంటుండడంతో దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తాగునీటి అవసరాలు తీర్చుకోలేని పరిస్థితులు ఉన్నాయి. ఆ కారణంతోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. అయితే ఈ పనులను పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్ట వద్దంటూ జాతీయ హరిత ట్రిబ్యునల్ 2020 అక్టోబర్ 29న ఉత్తర్వులు ఇచ్చింది. ఈ దశలో సీమ ఎత్తిపోతల పథకం పనులు అలస్యమవుతున్నాయని తాగునీటి అవసరాల కోసం తొలుత ఆరు పంపులను 32 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టాలని జలవనరుల శాఖ పాలనామోద ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ యజమాన్యం గ్రీన్‌ట్రిబ్యునల్ ఉత్తర్వులు భేఖాతర్ చేస్తూ 12 పంపులకు అండర్ టన్నల్ పనులు వేగవంతం చేసింది. స్పిల్‌వే పనులు దాదాపు పూర్తి చేయడంతో పాటు 120 మీటర్ల పోడవున 12 విద్యుత్ మోటర్లతో నీటిని సరఫరా చేసేందుకు 12 టన్నల్ నిర్మాణం పనులు కూడ ముమ్మరం చేశారు. రాయలసీమ లిప్టు పనులను గుట్టుచపుడు కాకుండా చేపట్టడమే కాకుండా పనులు సంబందించిన వివరాలను వెల్లడించేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు వెనుకడుగు వేస్తున్నారు. పనులకు సంబందించిన ఫోటోలను విలేకరులు సెల్‌ఫోన్‌లో చిత్రికరిస్తుండగా ఇరిగేషన్ శాఖ అధికారులు సెల్‌ఫోన్లు లాక్కునే ప్రయయత్నం చేశారంటే పనులు ఎంత రహస్యంగా జరుగుతున్నా వో ఇట్టే అర్థమవుతుంది. ఏదిఏమైనప్పటికి పర్యావరణ అనుమతులు లేకుండా అంతారహస్యంగా పనులు చేపట్టడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## నారా భువనేశ్వరీని కలిసిన కోడుమూరు టీడీపీ శ్రేణులు



**కోడుమూరు,జనవరి 9, ప్రభాతవార్త :** నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని చేపట్టడానికి వచ్చిన ఎన్టీఆర్ ట్రస్టు నిర్వహకురాలు నారా భువనేశ్వరీ మంగళవారం కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చింది. ఈ మేరకు ఆమె ఓర్వకల్లు విమానాశ్రయంలో దిగగానే జిల్లా టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు టీడీపీ శ్రేణులు కూడా అక్కడికి వెళ్లి నారా భువనేశ్వరీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నారా భువనేశ్వరీని కలిసిన వారిలో కోడుమూరు నియోజకవర్గ టీడీపీ సినియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి,నియోజకవర్గ ఇన్‌చార్జ ఆకేపోగు ప్రభాకర్,మహిళా నాయకురాలు కిరణ్మయి.తులస్సీ,సత్రమ్ రామ క్రిష్ణలు కలిశారు. జిల్లాలో నారాభువనేశ్వరీ ముందుగా మంత్రాలయం,ఎమ్మిగనూరు,ఆదోని,ఆలూరు,గుంటకల్,పత్తికొండ,కోడుమూరు ప్రాంతాలలో నిజం గెలవాలి అనే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఇన్‌చార్జ్ ఆకేపోగు ప్రభాకర్ వివరించారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**మంత్రాలయం,జనవరి 9,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు.ఇందులో ఎస్టిమేట్ కమిటీ ఛైర్మెన్ కళావతి,కర్నూలు జిల్లాజడ్జి ప్రతిభాదేవి వేరువేరు సమయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులుతీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో,ఫల, పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట తహశీల్దార్ చంద్రశేఖర్,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి విఆర్ఓ భీమన్నగౌడు తదితరులు ఉన్నారు.

## శిల్పా కార్తీక్ ప్రిమియర్ లీగ్ ఐపిఎల్ టోర్నమెంట్ ప్రారంభం

**బైక్ ర్యాలీతో క్రీడలో ఉత్సహం నింపిన శిల్పా కార్తీక్‌రెడ్డి**

**యువనాయకుడిగా యువకులందరిని ఆదర్శం**

**ఆత్మకూరు పట్టణంలో చరిత్రను తిరగవ్రాసిన శిల్పా కార్తీక్‌రెడ్డి**



**ఆత్మకూరు జనవరి9,ప్రభాతవార్త:** క్రీడాకారులో దాగి ఉన్న నైపుణ్యాని వెలికి తీసేందుకు శిల్పా కార్తీక్ ప్రిమియర్ లీగ్ ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున్న కార్యక్రమాని ప్రారంభించారు. ముందుగా వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో గౌడ్ సెంటర్, బస్టాండ్, నంద్యాల టర్నింగ్, రాజావీది, పాత బస్టాండ్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి యువకులో ఉత్సహాంను నింపారు. అనంతరం మైదానంలో క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక స్తోమత లేక ఎంతో మంది నిరుపేదలు క్రీడలను నమ్ముకొని ఇళ్ళకే పరిమితమైయారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అన్ని మండలాలో యువకులను క్రీడలతో ఉత్సహం నింపేందుకు కార్తీక్ ప్రిమియం లీగ్ కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలు ఎంతో ఆదర్శంగా నిలిచాయని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏగా ఉన్న మా తండ్రి శిల్పా చక్రపాణిరెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ప్రజల అభిమానంతో యువకులకు, క్రికెట్ టోర్నమెంట్‌తో మరో భవిష్యత్ ఇవ్వబోతున్నామని వివరించారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపోందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండోవ బహుమతిగా రూ.50వేలు, మూడోవ బహుమతిగా రూ.20వేలు, నాల్గోవ బహుతిగా రూ.10వేలు అందిస్తూ ప్రతి టీమ్‌కు క్రికెట్ కీట్లను పంపిణి చేయడం జరిగిందని వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదిస్తే సేవ చేసుకునే బాగ్యం కల్పించినవారు అవుతారని అన్నారు. రాబోయో ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆశీస్సులు ఉంటే ఎంఎల్‌ఏ అభ్యర్థి బరిలో నిలచి నిరుపేద కుటుంబాలకు అండగా ఉండడమే శిల్పా కుటుంబ లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయలేని విదంగా అభివృద్ధి చేస్తూ సొంత ఖర్చులతో క్రికెట్ టోర్నమెంట్‌తో యువతకు ఉత్సహాంను నింపడం వలన వైసిపి పార్టీలో యువ విభాగానికి శిల్పా కార్తీక్‌రెడ్డి ఆదర్శంగా నిలవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, ఉపాధ్యాక్షులు వరకవి నాగరాజు, 16వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరి, 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్, 3వ వార్డు కౌన్సిలర్ యూనుస్, మార్కెట్ యార్డు చైర్మన్ బాలస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

**- చంద్రబాబు సతీమణి భువనేశ్వరి**

**- మృతి చెందిన కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత**



**కౌతాళం,జనవరి 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టిడిపి కార్యకర్తల కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటామని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మంగళవారం చంద్రబాబు అక్రమ అరెస్టుతో తీవ్ర మనోవేదనతో మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన వద్దే ఈరమ్మ అనే మహిళా కార్యకర్త మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న టిడిపి అధిష్టానం మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను సందర్శించి వారికి ఆర్థిక సహాయం అందించాలని ర్ణయించింది. ఇందులో భాగంగా భువనేశ్వరి ఈరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు టిడిపి పార్టీ తరుపున రూ.3 లక్షల చెక్కును అందజేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.రాబోయే కాలంలో కూడా పార్టీకి వెన్నెముకగా ఉన్న కార్యకర్తలను మరిచిపోమని తప్పకుండా వారి కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ తిక్కారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,అడివప్పగౌడు, ఉలిగయ్య,రాఘవేంద్రరెడ్డి,ముత్తురెడ్డి,సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష



**సిబెళగల్,జనవరి9,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య రక్ష అని సిబెళగల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాండు రంగన్న అన్నారు.మంగళవారం సిబెళగల్‌లో సచివాలయం 1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు సంపత్,ఇతర వైద్యులు ప్రజలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ పాండు రంగన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు.అలాగే మారుమూల గ్రామాల్లో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న ప్రజల ఇంటి ముంగిటకే వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాని్న ప్రారంభించారని ఆయన తెలిపారు.ప్రజల ఆరోగ యం కోసం ముఖ్యమంత్రి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతోపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హరి ్షంచదగ్గ విషయమన్నారు.ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి అభిషేక్,వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం



**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) 75 వసంతాల వజ్రోత్స వ వేడుకల ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా కర్నూలు జిల్లాశాఖ అధ్వర్యంలో కర్నూలు రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో మంగళవారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు 75 మందితో మెగా రక్తదాన శిబిరం విజయవంతమయిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టీకే జనార్ధన్‌లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయిన మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వజ్రోత్స వాల వేడుకలో భాగంగా 75 మంది ఉపాధ్యాయులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడం, మహిళా ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తం అనేది యాక్సిడెంట్లలోను, సర్జరీల్లోను చాల అవసరం ఉందని అందుకు అనుగుణంగా సామాజిక బాధ్యతగా గురువులు రక్తదానం చేయడం హార్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి నాగరాజు, ఆర్థిక కార్యదర్శి ఐ రాంమోహన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎస్ ముదాసిర్ అహమ్మద్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి వీరచంద్రయాదవ్, గోవిందనాయక్, బిటి కల ందర్, బలరాం, కృష్ణమూర్తి, వై వెంకటేష్, అబ్దుల్ ఘని, కె సుబ్బరాయుడు, రామకృష్ణ, వీరేష్, భాస్కరాచారి, శ్రీరాములు, యం వరప్రసాద్, వి రామాంజనేయులు, ఎల్లప్ప, సుదర్శనం, పిసిహెచ్ బాలయ్య,ఈ రాముడు, ఎస్ మిన్నెల,పి ఈశ్వరప్ప,శాంతమూర్తి, శంకరప్ప, యు సురేష్, ఆర్ నాగరాజుశెట్టి, శ్రీనివాసులు, ఈరన్న,బి రంగసా ్వమి, కె హనుమంతప్ప, జి చిన్న నరసింహులు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

## ధర్మకర్తల మండలి విస్తృత సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు జనవరి09,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి విస్తృత సమావేశంను మంగళవారంనాడు నిర్వ హించడం జరిగింది.కాగా దేవస్థానం పరిపా లన భవన సముదాయంలో అజెండాలోని ఆయా అంశాలపైన విస్తృతంగా కొనసాగింది. ఈక్రమంలోనే ఉదయం 11 గంటల సమయానికి పాలక మండలి సమావేశం ప్రారంభమవ్వడంతో తిరిగి మధ్యాహ్నం వరకు వాడివేడిగా అంశాలపైన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు సమక్షంలో సభ్యులతో సమావేశం కొనసాగింది.ఈ నేపథ్యాంలోనే ధర్మకర్తల మండలి సమావేశ అంజెండాలో 59అంశాలతో ప్రారంభం కాగా వాటిలో విస్తృత సమావేశంలో 57 అంశాలను మండలి అమొదం తెలపడం జరిగింది.ఈక్రమంలోనే 02 అంశాలను గురించి కమీషనర్ వారికి నివేదిక సమర్పించాలని నిర్ణయించడం జరిగింది.ఈ సందర్భంగా సమావేశంలో క్షేత్ర సుందరీకరణలో భాగంగానూ మరియు భక్తులు సేద తీరేందుకు నూతనంగా 20 ఎకరాలలో ఉధ్యానవనం ఏర్పాటుకు నిర్ణయం,మల్లమ్మ కన్నీరు నుంచి డంప్పిగ్ యార్డు వరకు సెంటర్ మీడియన్ విధ్యుదిపాలు ఏర్పాటుకు 40లక్షల అంచన వ్యయం నిర్ణయం,విధు ్యద్దీపాల మరమత్తులు చేపట్టుటకు వీలుగా హైడ్రాలిక్ ల్యాడర్ కోనుగోలుకు ఆమోదం అంచనా వ్యయం రూ.40లక్షలకు నిర్ణయం.నంది సర్కిల్ వద్ద రహదారి విస్తరణ పనులకు అమోదం,భక్తులు శ్రీశైలమార్గాన్ని సులభంగా గుర్తించేందుకు వీలుగా కల్వకుర్తి మరియు అచ్చంపేట జంక్షన్ల వద్ద ఆర్.సి.సి ముఖద్వారాలు నిర్ణయానికి నిర్ణయం,అన్నప్రసాద వితరణ విభాగంలో అదనంగా ఫ్యూమ్ ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటుకు అంచన వ్యయం రూ.17 లక్షలకు నిర్ణయం తదితర అంశాలపై విస్తృత సమావేశం అమొదం పలికారు.ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు శ్రీమఠం విరూపాక్ష య్యస్వామి,మేరాజోత్ హనుమంతు నాయక్,కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులు తన్నిరు ధర్మరాజు, మదుసుదన్‌రెడ్డి,ఎక్స్ అఫిషియే సభ్యులు హెచ్.వీరయ్య,దేవస్థానం ఈఈ రామకృష్ణ,మురళీధర్‌రెడ్డి,సహయ కార్యనిర్వహణాదికారలు ఫణీధర్‌ప్రసాద్,మొహన్,హరిదాసు,అదికారులు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి



**కోవెలకుంట్ల, జనవరి 9, ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేరొ ్కన్నారు. మంగళవారం సంజామల మండలం పేరుసోముల గ్రామ సమీపంలో విష్ణుకంటి క్షేత్రం శ్రీ లక్ష్మీకంబగిరి స్వామి ఆలయంలో కాటసాని సతీమణి, కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారి మూల విగ్రహాలను దర్శించుకొని అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బనగానపల్లె నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి, మళ్లీ తనను ఎమ్మెల్యేగా మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని దేవుని ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు.

## ఈనెల 19వ తేదిన చలో విజయవాడకు - ఎమ్మెల్యే



**పత్తికొండ,జనవరి9,ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదిన విజయవాడలో స్వరాజ్య మైదానంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,సానుభూతిపరులు అంబేద్కర్ బిడ్డలు తరలిరావాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవి సూచించారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి 125 అడుగుల డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించునున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న,జిల్లాల్లో,మండలాల్లో,గ్రామాల్లో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ కొమ్ముదీపిక,ఈవో నరసింహుడుల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఆమె పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమానికి సామాజిక న్యాయ మార్గంలోనే నడుస్తామని మేం ప్రతిజ్ఞ చేస్తున్నామని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామ సచివాలయ కార్యాలయాల్లో ఈనెల 19వ తేది వరకు అంబేద్కర్ ఉత్సవాలు జరపాలని వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపట్టాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక,ఎంపిపి నారాయణదాస్, నెట్టేకల్, పాలబాషా,సుంకన్న,టైలర్ రంగన్న,ఎంపిటిసి 2 నీలకంఠ, వార్డుమెంబర్లు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,గుండు మహమ్మద్,బండి మస్తాన్,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి వైపు బాటలు -ఎమ్మెల్యేకు అపూర్వస్వాగతం



**నంద్యాల క్రైం, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతంగా సాగుతుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 25వ వార్డు సాయిబాబానగర్‌లో కౌన్సిలర్ కృష్ణమోహన్, వెంకటలక్ష్మీ అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆ వార్డు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. ప్రతిఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ అప్యాయత దక్కుతుంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయి పర్యటన సాగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు నంద్యాల నియోజకవర్గంలో పట్టణం ఎటువైపు వెళ్లిచూసినా ఎన్నడు జరగనంత అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకువస్తారని ఆరోపించారు. జగనన్న చేసిన సంక్షేమ అభివృద్ధి ప్రజలముందర కనిపిసో ్తందని తెలిపారు. గతంలో అభివృద్ధిని గాలికివదిలేసి కార్యకర్తలు, నాయకులు జేబులు నింపుకోవడం తప్పా అభివృద్ధి చేసిందిలేదని చెప్పారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమానికి పెద్దపీటవేసిన గొప్ప నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. నంద్యాలలో మరోసారి తెలుగుదేశం జెండా కనుమరుగుఅవుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర మ్న్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, మౌలాలి, దస్తగిరి, కబీర్ బ్రదర్స్, కాశీం, ఇదయతుల్లా, రమేష్, సాల్మాన్‌ఖాన్, శ్రీను, లక్ష్మీనారాయణ, దస్తగిరి, షేక్షావలి, కౌన్సిలర్లు షహనాజ్, శోభారాణి, చంద్రశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, కిరణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, పార్థుఉడు, ఆంజనేయులు, జలీల్ బాష, చింతా శ్రీనివాసులు, శంకర్‌నాయక్, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.5లక్షలు విరాళం



**బనగానపల్లె,జనవరి9,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పల్లా శేషయ్య అనే భక్తుడు రూ.5లక్షల విరాళాన్ని ఆలయ ఈవో వీఎల్ఎన్ రామానుజన్‌కు ఆలయం వద్ద మంగళవారం అందజేశారు.ఆలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు తమ వంతుగా విరాళాన్ని అందజేసినట్లు దాత పల్లా శేషయ్య తెలిపారు.ఇందుకు దాత పల్లా శేషయ్య కుటుంబ సభ్యులను తగిన విధంగా సత్కరించి ఈవో రామానుజన్ వారికి ఆలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల సంబరాలు

**పెద్దకడబూరు,జనవరి 9,ప్రభాతవార్త:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఐదేళ్ళ పూర్తయిన సందర్బంగా మంగళవారం పెద్దకడబూరులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్బంగా పురుషోత్తంరెడ్డి,రాంమోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో పాదయాత్రతో ప్రభంజనం సృష్టించారని ప్రజా సమస్యలు తెలుసుకొని 2019 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ సాధించి ప్రజలకు చేరువయ్యారన్నారు.వైసిపి అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి సిఎం చేసేందుకు ఎదురు చూస్తున్నారన్నారు.

